
# మేదర స్వర్గం

కవికొండల వేంకటరావు

ప్రేమ అనేది చిన్నప్పట్నుంచీ ప్రవర్ధమాన మౌతుంటూ తుదకు వివాహంగా పరిణమించేది భాగ్యవంతుల్లోకన్న బీదల్లోనే ఎక్కువ అని అనిపించక మానదు, విన్నవాళ్లందఱికీ, మేదరగూడెంలో చెప్పుకునే ఆ వాళ్ల ప్రణయగాథనుబట్టి.

మేదరోళ్ల పోతన్న చిన్నగుంటడిగా వున్నప్పుడేం జరిగిందిటా?—నా డొక గుడిసెలో అరుగుమీద కూర్చుని చూస్తూన్నాట్ట. ఎదూరుగుండా ఓ వెల్లడిస్థలం వుంది. ఆస్థలంలో ఓ పాత పాడయిపోయిన బండీ వుంది. ఆబండిమీద కెక్కి సుమారు ఓఇరవై మంది అంతపిల్లా ఇంతపిల్లా ఆడ మగ వివక్షత లేకుండా కూర్చుని ఆడుకుంటూవున్నారు. కొందఱు కాడిమీద, కొందఱు వెనుమొసాన్ని, కొందఱు మధ్యను మొత్తంమీద అందఱూ బండి తేలిపోకుండా జాగ్రత్తపడ్డారు. కాని వాళ్లల్లా ఆడుకుంటూంటే ఓ పెద్దవాడు గబుక్కున దూరాన్నుంచి "ఓరి! మీాయిల్లు వల్ల కాదుగాను. ప డి పో తా రు. ఆ బండి ఎక్కారూ?" అని ఆంజనేయుల్లాగు గెంతి వాళ్లను పట్టుకోబోయేడు. ఆపాళంగా బండిమీాదన్న పిల్లలందఱికీ జడుపెత్తింది. అందఱూ కూడా కొందఱు బిక్కమొగాల్తో, కొందఱు వెక్కివెక్కిఏడుపుల్తో, కొందఱు బెదురుచూపుల్తో ఇలాగ్గాపరుగుచ్చుకున్నారు.

ఆ భయపెట్టే మనిషి, అమాంతంగా వాళ్లల్లో ఓచిన్నగుంటని రెండుచేతులా ఎత్తి పట్టేడు. దూరాన్నించి పోతన్న చూస్తూ వున్నాడు. చూస్తూవున్న పోతన్న నింకా చూడనట్టు గుడిసెలో లోతట్టునుండి వెదుళ్లపేళ్లు చీల్చుకుంటూవున్న ఓముసిల్ది "ఒరేవు! పోతనోయి! నీపిల్లాన్ని వాడెత్తుకుపోతున్నాడురో" అంది. పోతన్నకు పట్టరాని దుఃఖం వచ్చేసింది. నిజంగా ఎంచితే పోతన్నకూ ఆగుంటకూ పెళ్లీకాలేదు ఏమీాకాలేదు. అసలు వాళ్లిద్దఱికీ పెళ్లి అవుతుందో లేదో. ఊరికే వానికంది ముసిల్ది.



"ఆబండిమీదకెక్కి సుమారు ఓఇరవై మందికూర్చుని ఆడుకుంటూవున్నారు."




"కన్నమ్మ ఓమాపు తడికెను పురికొస పోస్తూవుంది. పోతన్న ఓవిసనకర్ర అల్లుతూ వున్నాడు."

ముసిలిదాని. మాట విన్నాడు:కమోసు ఆంజనేయులుమనిషి — ఆవెంటనే తా నెత్తు కున్నపిల్లని తీసుకొచ్చి పోతన్న నెత్తిమీద కూర్చోపెట్టి "నీపెత్రాం నాకెందుకురా? నీపెత్రాం నాకెందుకురా?" అని వాడి నెత్తి మీద కూర్చోపెట్టినట్టు కూర్చోపెట్టి కిందకు జార్చి తాను మాయమైపోయాడు. బిక్క మొగాల్తోనూ, ఏడుపుమొగాల్తోనూ వున్న పిల్లకాయలంతా వెనక్కు చూస్తూ ఆ ఆంజ నేయులుమనిషిచేష్టకు పకపకా పకాపకా నవ్వినాకే. వాళ్లన్నమాటేమిటి? గూడెం యావన్మందీ ఆవినోదంలో పాల్గొన్నారు.


పోతన్న అన్న పైగుంటడు తన నెత్తెక్కి దిగిన గుంటను చూచేడు. ఆగుంటతల్లి దూరాన్నుంచి "ఒలేవు! నీయిల్లు మాసి పోను. ఆడినెత్తెక్కి కూకునేకన్న ఇక్కడ కూకుని యీపేళ్లు మణిసిపెడితేం? అణాడబ్బు లొస్తయికాదే బుట్టకి!" అని కూకేసింది. గుంట పాఱిపోయింది. గుంటవెనకాతలే పోతన్నచూపులు చెమ్మగిల్లాయి.

గుంటకు ఎనిమిదే ళ్లుంటాయి. పోత న్నకు - మఱేమన్నా - పంద్రెండే ళ్లుంటాయి.

ఆపొద్దుమొదలూ పోతన్న తన ప్రణయ గాథకు పునాదివేయడం. గుంటపే రెవరా అని ఆలోచించేవాడు దాన్ని పిలిచేవారి నోటెంట. పిల్లతండ్రి ఎవరా అని తిలకించే వాడు దాన్ని బజారుకు తీసుకెళ్లే మొగా డెంక. పిల్ల నవ్వొలికిస్తూంటే ఇక పోతన్న



రూపం తబ్బిబ్బైపోయింది! గబగబా వెళ్లి "ఒలేవు! కన్నమ్మా!" అని కావులించుకు ఎత్తి కుదేసేవాడు. ఒళ్లంతా నలిపేసేవాడు.



కన్నమ్మకు తొమ్మిదేళ్లొచ్చాయి పోతన్నకు మఱేమన్నాపదమూడేళ్లొచ్చాయి.

పైబడ్డ ఏడాదిలో వూసేంటంటే — ఆమేదరగూడెంలో వాళ్లిద్దఱికీ మహాజత అని అనుకునేవారు పిల్లలంతా. పెద్దవాళ్లున్నూ అనుకునేవారు, "ఇఖ వాళ్లిద్దఱికీ పెళ్లి తప్పని సరిగా చేస్తేనే యీ ప్రపంచంలో ఈడూ జోడూ అనేపదానికి సార్థకం" అని.

గుంటకి పదేళ్లొచ్చాయి. గుంటడికి మఱేమన్నాపధ్నాలుగేళ్లు వచ్చాయి.

ఈయేడాదిలో వూసేంటంటే — పోతన్నకూ, కన్నమ్మకూ పెళ్లైందని అష్టాదశ వర్ణాల్లోను పట్నమంతా మోగిపోయింది. కన్నమ్మమెళ్లో పుస్తెమెఱుపు, పోతన్న కళ్లల్లో నిదానంగా సెడట్టుకు నిల్చిపోయింది.

పోతన్న కోఇరవైమే ళ్లొచ్చాయి. కన్నమ్మ కోపదారేళ్లొచ్చాయి. కన్నమ్మ అత్తింటి కొచ్చి పోతన్నతో సరాసరి కూచుని, పేడుతియ్యడం, అంచుకొయ్యడం, వెన్నెల్లో మొయ్యడం, వడపదుయ్యడం, ఇలాంటి కులవృత్తిపనుల్లో మఱిలీది.

మనువుచనువుకొద్దీ, ఓరోజుని షరీ దగ్గరసా ఆరుబయట కూర్చున్నారు పోతన్నా కన్నమ్మా యిద్దఱూను. కన్నమ్మ ఓచూపు తడికెను పుంటాస పోస్తూవుంది. పోతన్న ఓవిసనకర్ర అల్లుతూవున్నాడు.

ఆసమయంలో వాళ్లచుట్టూవున్న జగత్తు ఎలావుందో ముందుగా ఆకలించి, తరువాతను వాళ్ల ఆంతరంగికప్రవృత్తి యోజిస్తే ఎటువంటి వానికైనా బోధపడుతుంది. ఈజగత్తు మిథ్య అనీ, మిథ్యేకాదు అసలే లేదనీ, అక్కడున్నదల్లా పోతన్నా కన్నమ్మా ఇద్దఱే అనీ బోధపడుతుంది.

నిజంగా చుట్టూవున్న పెంటపోగుల ధూళి, కసాయిదుకాణంమీదుగా ఎగిరివచ్చే గద్దయీల, గుడారోళ్ల కుక్కమొఱుగు, గుడిసెలయిఱుకు, ఇవేమిన్నీ వాళ్ల మనస్సుల్లో మననం గొల్పడంలేదు. వాళ్ల మనస్సుల్లో పనిచేస్తూవున్న దొకానొక ప్రేమ తరంగము! చిన్ననాటి వాళ్లయొక్క యొకానొక కల! — ఆకలవెలుగునే మెలకువగానే వాళ్లదైన యొకానొక నిదురజోగు.

కన్నమ్మ అంది పోతన్నతో — "ఈ యేళ సీవిసనకర్ర ఎవరిచేతుల్లో పడి మెఱిసి

పోతుందో?" అని. పోతన్న "మహారాజులుంగారు పురమాయించేరే ఇది. ఆయనే విసరుకుంటారుట దీంతో" అన్నాడు. కన్నమ్మ వెంటనే అది "అబ్బో! అబ్బో! ఆకూంత విసినికఱ్ఱకే నీ వంత కులుకు కులికిపోతే నే నెంత కులికేదిరా యీచూపుతడిక్కి! ఇది మహారాణీగారు పురమాయించేరు. ఆవిడ దీని వెనకాతనుండి నాట్యమాడతారంట" అంది.

సంతోషాశ్రులు ఇద్దఱికీ వెల్లివిరిసిపోయినాయి పైసల్లాపంతో. ఇద్దఱూ వారివారి చేతల్ని అమ్మజూపడానికి ప్రయాణమయినారు.

ఆరోజు చాలా ఉక్కగావుంది. అంజనీ ప్రియుడు మఱ్ఱోతూరి ఏడుఘడియలు ఉగ్గబట్టడం ఆరోజునే అన్నట్లు మిక్కిలీ ముక్కిపోతూవుంది జగత్తు అంతా.

మహారాజావారూ, మహారాణీగారూ ఇద్దఱూ కోటగోడలమధ్యన వుండి అనుకుంటూవున్నారు.


మహారాజావారు "ఇంకా పురమాయించిన విసనకఱ్ఱ రాలేదేమిరా?" అని. మహారాణీగారు "ఈగోడ తీసివేసి యిక్కడో చూపుతడికె కట్టించినా బాగుండేది. రవ్వంత యూపిరాడేదేమో?" అని.

ఎంతకూ మేదరవాళ్లెవళ్లూ విసనకఱ్ఱ గాని, చూపుతడికెగాని తీసుకుని వచ్చిన జాడ కనపడలేదు. అందుమీద సేవకుల్ని పిలిచి, మహారాజావారు వెళ్లి కనుక్కొని ఆమేదరవాళ్లను రెక్కలు విఱిచికట్టి తీసుకు రమ్మన్నారు.

సేవకులు కోటలోంచి వీధిలో కొచ్చి మేదరవాళ్లు వస్తున్నారేమోనని చూంచేరు. మేదరపోతన్న, తా నానాడు మహారాజులుంగారికోసం అల్లి మహారాజులుంగారికోసం తీసుకువస్తూవున్న విసనకఱ్ఱ చేతపుచ్చుకుని తానే విసురుకుంటూ వీథంట నడుస్తూ, కోట కూడా దాటి అవతలవీధి కెక్కడకో పోతూవున్నాడు.

అందుమీద సేవకులు మేదరపోతన్నను కూకేశారు. కాని పోతన్న వెనక్కు తిరిగి చూడ్డాయె. వాని నడకే పరుగులాగుంది. చేతిలోని విసనకఱ్ఱతో తన వొళ్లు విసురుకుంటూ పోతూవున్నాడు. వెనకచూపు లేనేలేదు వాని కళ్లల్లో. పోతన్న పెళ్లాం కన్నమ్మ అయినట్టాయినా చూపుతడిక నెత్తి నెట్టుకుని ఒకటేనడక ఒకటేనడక ఊరావలి ఉజ్మండలంకేసి. తన నీడను మాత్రం తనతోకూడా రమ్మన్నట్టు సంజ్ఞామాత్రంగా మునివ్రేళ్ల పూమట్టెల్ని సవ్వడిగా విస్తూంది.

సేవకులు వెళ్లి ఆ రెండువింతలూ రెండు మహాసమస్యల్లాగు రాజదంపతులకు విన్నవించారు. రాజదంపతులు ఆమేదరవాళ్ల వెఱ్ఱి యెట్టిదో గ్రహించుదామని, మేడదిగి,




" పోతన్న:—ఓసి! ఈ రోజున ఒక్క శరీరానికి చెమటపోయడమే కాదే, హృదయానికూడా పోస్తూవున్నట్టుంది."

13. 12. 10౨ రాజీ

కోటవెలువడి, తోటవిడిచి, పేటలోపడి, ఊరావలకు జేరుకున్నారు. రాజదంపతుల్తో అమాత్యాదులు, అమాత్యాదుల్తో ప్రజలు, ప్రజల్తో పశువులు, యావన్మందీ ఆయుక్క-పోతలో, ఎవళ్లయూర్పులగాలితోనే వాళ్ల వళ్లు ఆర్పుకుంటూ నడవసాగేరు.

చివరకు వింటే ఆమేదరదంపతుల నోటి నుంచి తేలిన రహస్యం ఇది —

కన్నమ్మ:—"పోతన్నా! నీ విసనకర్ర మహారాజులుంగారి కివ్వక నివ్విసురుకుంటూ వున్నా వేమిరా? బాగుంటుందిరా? ఆసంగతి చూస్తే మహారాజులుంగా రుచ్చుకుంటార్రా" అంది.

పోతన్న:—"ఓసి! ఈ రోజున ఒక్క శరీరానికి చెమటపోయడమేకాదే, హృదయానిక్కూడా పోస్తూవున్నట్టుంది. చూడు. ఆలాంటప్పుడు నే ముందు విసురుకోకుండా యింకోళ్లకీవిసనకర్ర ఎలా ఇవ్వగలను చెప్పూ!" అన్నాడు.

"అదే నే నాలోచిస్తూవున్నదీని. ఈ రోజున ఉక్క-పోత నాలుగ్గోడలమధ్యనీ వున్నట్టుగాలేదురా పోతన్నా! దజ్యండలాన్ని కూడా తీసిపారేసి, ఆదగ్భిత్తికి బదులుగా ఈచూపుతడికెకడితే ఎలావుంటుందో అని ఆలోచిస్తూపోతూవున్నాను" అంది కన్నమ్మ.

"అప్పుడు నీచూపుతడికెల్లోంచి స్వర్గం కనిపిస్తుంది" అన్నాడు పోతన్న.

విన్నవాళ్లంతా తాం భూమ్మీద పడుతూవున్న ఉక్క-బాధ మఱిచిపోయి వాళ్లను వెఱ్ఱిగా చూడదొడగేరు. మహారాజులుంగారూ, మహారాణీగారూ కూడాను!

